# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

epaper.manachourasta.com

సంపుటి : 01 | సంచిక : 32 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | సోమవారం, 29 డిసెంబర్ 2025 | పేజీలు : 04




ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం 3




## ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు

# పరిష్కరిస్తాం..

- సామాజిక దృక్పథం కలిగిన యూనియన్ టీఎస్‌యూటీఎఫ్
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- అట్టహాసంగా ప్రారంభమైన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర సదస్సు
- యూనియన్ ర్యాలీతో ఎరుపెక్కిన జనగామ

జనగామ, మన చౌరాస్తా : ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధ్యాయులు సామాజిక నిర్దేశకులని, మారుతున్న సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మరింత పెరిగిందని, టీఎస్‌యూటీఎఫ్ లాంటి సామాజిక దృక్పథం కలిగిన సంఘాలు సమాజానికి అవసరమని అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర సదస్సు, రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలకు రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సమావేశంలో మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర సదస్సు ప్రారంభం సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

- మన చౌరాస్తా, జనగామన ప్రతినిధి

2


wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way






# ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తాం..





- **సామాజిక దృక్పథం కలిగిన యూనియన్ టీఎస్‌యూటీఎఫ్**
- **పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**





**జనగామ, మన చౌరాస్తా :** ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధ్యాయులు సామాజిక నిర్దేశకులని, మారుతున్న సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మరింత పెరిగిందని, టీఎస్‌యూటీఎఫ్ లాంటి సామాజిక దృక్పథం కలిగిన సంఘాలు సమాజానికి అవసరమని అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర సదస్సు, రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలకు రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర రోజురోజుకు మారుతుందని, ఈ రోజు రాజ్యాంగాన్ని కాపాడుకువలసిన బాధ్యతతో రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయాలని అన్నారు. రోజు రోజు అబద్ధాల ప్రచారాలు పెరిగిపోతున్నాయని, ఈ సందర్భంలో నిజాలు మాట్లాసుకోవడానికి ఇలాంటి విద్యా సదస్సులు అవసరమని అన్నారు. తాను పెరిగిన వాతావరణం, పడ్డ బాధలు తనకు తెలుసునని అందుకే ప్రజల మధ్యనే ఉంటానని అన్నారు. టీఎస్‌యూటీఎఫ్లో పనిచేసే ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేస్తూ, ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం పాటుపడుతున్నారని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య నాణ్యత ఉన్నప్పటికీ తల్లిదండ్రులు ఎందుకు దూరం అవుతున్నారని, ఇది ఆలోచించాల్సిన విషయమన్నారు. విద్య ద్వారా మాత్రమే సమాజం అభివృద్ధి సాధ్యమని అన్నారు.

కార్యక్రమంలో టీజీఈజేఏసీ చైర్మెన్మారం జగదీశ్వర్, టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకట్, టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస రావు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గ భవాని, జంగయ్య, కోశాధికారి లక్ష్మా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రాజా శేఖర్ రెడ్డి, సత్యానంద్, శాంతి కుమార్, శారదా, రంజిత్ కుమార్, రాజు, రవి ప్రసాద్ గౌడ్, రవి కుమార్, శ్రీధర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్, జీఎస్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొర్నెలిస్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, మడూరి వెంకటేష్, జయప్రకాష్, హేమలత, శ్రీనివాస రావు కృష్ణ, కందుల శ్రీనివాస్, కృష్ణ మూర్తి, వసంత్ నాయక్, తోట వెంకటేశ్వర్లు, యాదవ రెడ్డి, శ్రీహరి, కనకయ్య, ఉప్పలయ్య, రాము, 33 జిల్లాల నుంచి ఉపాధ్యాయులు హాజరయ్యారు.












# కాంగ్రెస్ ప్రజల పార్టీ : కొమ్మూరి

**జనగామ, మన చౌరాస్తా :**

దేశ స్వాతంత్ర్య సమరానికి ఊపిరి పోసి, రాజ్యాంగ విలువలకు కంచుకోటగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ అని, ఇది ప్రజల పార్టీ అని జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జనగామ నియోజకవర్గ ఇంచార్జి కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన వహించగా కొమ్మూరి ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ '141 ఏళ్ల కాంగ్రెస్ చరిత్ర అనేది కేవలం గతం కాదు.. అది మన అందరి బాధ్యత.. పార్టీ అంటే పదవులు కాదు.. ప్రజల పక్షాన నిలబడే సంకల్పం.. కాంగ్రెస్ అంటే నిన్న, నేడు, రేపు.. ప్రజాపాలనకే అంకితమైన ప్రయాణం. దేశానికి స్వాతంత్ర్యం మాత్రమే కాదు, ప్రజలకు హక్కులు కల్పించింది కాంగ్రెస్ పార్టీ. రాజ్యాంగానికి ప్రాణం పోసింది కాంగ్రెస్ పార్టీ..' అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకొని, సమానత్వం, న్యాయం, అభివృద్ధి అనే మూడు స్తంభాలపై రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహరెడ్డి, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా, జనగామ, తరిగొప్పుల, నర్మెట్ట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, వగాలబోయిన యాదగిరి, రాజబోయిన లక్ష్మీనారాయణ, సర్పంచ్ లు చిర్ర సత్యనారాయణరెడ్డి, కర్రె పర్శ రాములు, కార్ల సరిత, అర్జుల మధుసూదన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బానోతు బన్ని నాయక్, బొట్ల నర్సింగరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేడ శ్రీనివాస్, బక్క శ్రీనివాస్, అలేటి సిద్దిరాములు, సాదం మధుసూదన్, మహేందర్, తుపాకుల రాములు, సిద్ధులు, బిక్షపతి, చిన్న, నరేందర్, ప్రవీణ్, రఘు గౌడ్, రాజు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కలిసిన కుమ్మరి సంఘం నాయకులు

**జనగామ, మన చౌరాస్తా :** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జనగామ కుమ్మరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుతల యాదగిరి, జనగామ జిల్లా అధ్యక్షులు వంగపల్లి కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకర్గంలోని దూల్మిట్ట మండలం కొండాపూర్‌లో పోచమ్మ గుడి నిర్మాణం డబ్బులు లేక ఆగిపోయినట్టు తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే గుడి నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. వారి వెంట కొండాపూర్ గ్రామ అధ్యక్షుడు రాజు, మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, గర్నెపల్లి కనకయ్య, చిన్న కనకయ్య, జనగామ పట్టణాధ్యక్షుడు ఏనుగుతల సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుల ఎన్నిక

**మద్దూరు, మన చౌరాస్తా :** మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు సమావేశమై నర్సాయపల్లి గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ ని మండల సర్పంచ్ ల ఫోరం అధ్యకుడిగా ఎన్నుకున్నారు. ధూల్మిట్ట మండలంలో బెక్కల్ గ్రామ సర్పంచ్ నలగొప్పుల రేణుకా రాములు గౌడ్‌ను మండల సర్పంచ్ ల ఫోరం అధ్యకులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 30దీన మల్లన్న హుండీ లెక్కింపు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ఈ నెల 30న హుండీ, బియ్యపు హుండీ లెక్కిస్తున్నట్లు ఆలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు హుండీ లెక్కింపు, బియ్యపు హుండీ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

## కొమురవెల్లిలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, PACS మాజీ చైర్మన్ మెరుగు కృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ లింగంపల్లి శ్రీనివాస్, కార్యదర్శులు సార్ల లింగం, స్వాములపల్లి రమేష్, శెట్టిపల్లి విజేందర్ , కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుపుల రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరుపుల కృష్ణ, అయినాపూర్ ఉప సర్పంచ్ మల్లం శీను, రసులాబాద్ గ్రామ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్, చెరుకు రమణారెడ్డి, ముత్యం అంజయ్య, ముత్యం నర్సింలు, పుట్ట కనకరాజు, కంకణాల దుర్గయ్య, మల్లం శేఖర్, కోల్ బాయ్ కనకయ్య, గీస లింగం, రామ్ సాగర్ రాములు, లింగంపల్లి మల్లేష్ పాల్గొన్నారు.





## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల ఇంచార్జి బండకింది హరిబాబు గౌడ్, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావించి 140 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణం పోసిన పార్టీ కాంగ్రెస్ అని, పేదల గొంతుకగా, రైతుల ఆశగా, కార్మికుల హక్కుల రక్షకుడిగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్లు ఇజ్జగిరి రాములు, జెరిపోతుల రాజు, నల్ల సిద్ది నర్సమ్మ, మల్లయ్య, సిద్దుల, గుట్ట చైర్మన్ మల్లారెడ్డి, డైరక్టర్లు, మండల మహిళా అధ్యక్షులు అంరోజ్ భాగ్య లక్ష్మి, మాజీ మార్కెట్ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డీ, గుర్రం బాలరాజు, రమేష్, మల్లేశం, ఆగయ్య, యూసుఫ్, యాదిరెడ్డి, బుచ్చిరాజు, శ్రీనివాస్, ఉస్మాన్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. దేశ స్వాతంత్ర్య సాధన కోసం అనేక మంది త్యాగాలు చేసిన పార్టీగా కాంగ్రెస్ నిలిచిందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో సోనియా గాంధీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగంలో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిటుకూరి అనిల్, ముత్యం అశోక్, జక్కుల అనిల్, చిదురాల స్వరూపతో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

**అక్కన్నపేట,మన చౌరాస్తా :** అక్కన్నపేట మండలం కేశ నాయక్ తండా గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు కేశ నాయక్ తండా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఆదివారం గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువజన సంఘాలు, మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎంప్లాయిస్ అసోసియేషన్ కన్వీనర్ లావుడ్య రవి నాయక్ మాట్లాడుతూ తండా అభివృద్ధి కోసం సర్పంచ్, వార్డు సభ్యులు ఐక్యంగా పని చేయాలని సూచించారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యులకు పూలమాలలు, చేనేత టవల్స్‌తో ఘన సన్మానం నిర్వహించి, సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని బహుకరించారు. సర్పంచ్ సులోచనదేవన్ మాట్లాడుతూ తండా ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని, ప్రజల కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నూతన వార్డు సభ్యులు లావుడ్య శ్రీనివాస్ నాయక్, అనిల్ నాయక్, లలిత రమేష్ నాయక్, ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ సలహాదారు లావుడ్య జుమ్లా నాయక్, కోకన్వీనర్లు లావుడ్య రాజా నాయక్, లావుడ్య శ్రీను నాయక్, రాజేందర్ నాయక్, సురేష్ నాయక్, సుధాకర్ నాయక్, గుగ్లోత్ రమేష్ నాయక్‌తో పాటు తండా పెద్దలు ఉమ్లా నాయక్, బలరాం నాయక్, సీతారాం నాయక్, బక్షి నాయక్, కిషన్ నాయక్, భాస్కర్ నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన
# మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ తండ్రి అంబాల మొగిలి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన అంబాల మొగిలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ దుఃఖ సమయంలో తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంబాల మొగిలి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సన్మానం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని సన్మానించారు. రైతులు, మహిళలు, గ్రామాల అభ్యున్నతికి సహకార సంస్థల ద్వారా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ చేసిన సేవలకు గాను ఆయనను గౌరవించారు. అలాగే సహకార సంస్థల ద్వారా రైతులకు చేసిన ఎనలేని కృషికి గుర్తింపుగా, భారతదేశంలోనే తొలి మహిళల సహకార డెయిరీ యూనియన్ స్థాపనకు, దేశంలోనే మహిళలు నడిపే తొలి డెయిరీ ఏర్పాటు కోసం చేసిన ప్రయత్నాలకు గాను ఈ సన్మానం జరిగింది.







Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**